ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – కేంద్రకారాగారం, విశాఖపట్నం – దుళ్ళ మహేశ్వరరావు S/o (లేట్) రాము నాయుడు, ఖైదీ. నెంబర్.5409 – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.636

తేది:08/07/2022

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.315, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:20.04.2022.
2. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.394, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:17.05.2022.
3. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.459, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:02.06.2022.
4. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.552, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:23.06.2022.
5. దుళ్ళ మహేశ్వరరావు S/o (లేట్) రాము నాయుడు, ఖైదీ. నెంబర్.5409, కేంద్రకారాగారం, విశాఖపట్నం, వారి యొక్క ధరఖాస్తును, శ్రీ.కడుబండి శ్రీనివాస రావు, యం.యల్.ఏ, శృంగవరపుకోట నియోజకవర్గం, విజయనగరం జిల్లా వారి ద్వార, తేది:28.06.2022.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను వురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ, కేంద్రకారాగారం, విశాఖపట్నం జైలులో వుంచిన దుళ్ళ మహేశ్వరరావు S/o (లేట్) రాము నాయుడు, ఖైదీ. నెంబర్.5409, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న జి.ఓ.ఆర్.టి.నెంబర్.552, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:23.06.2022 లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరికొంత కాలం అనగా 09.07.2022 నుండి 23.07.2022 వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు. ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నివేదిక లేకుండా వుండడం తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, విజయనగరం జిల్లా వారిని ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

హరీష్ కుమార్ గుప్త

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్రకారాగారం , విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.
సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, విజయనగరం జిల్లా.
జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమం, సంస్కరణలు, సర్వీసులు
మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, విజయనగరం జిల్లా.
జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్,సి.ఎన్.ఆర్ పారడైస్, ఎన్.హెచ్-5, సర్వీసు రోడ్,
తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆంధ్ర ప్రదేశ్.
నకలు ప్రతి : దుళ్ళ మహేశ్వరరావు S/o (లేట్) రాము నాయుడు, ఖైదీ. నెంబర్.5409
బొద్దాం-గ్రామం, వేపాడ - మండలం, విజయనగరం జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

వి.కె. విభాగాధికారి